



# విభారే

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY





PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి | మంగళవారం 28-11-2023 | సంపుటి : 06 | సంచిక : 80 | పేజీలు : 8 | వెల : రూ 3-00

# స్వరాజ్ మైదానంలో అంబేడ్కర్ స్మృతివనం



### త్వరగా పూర్తి చేసి ..రిపబ్లిక్ డేకు సిద్దం చేయాలి
### ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం జగన్ ఆదేశం

విజయవాడ,నవంబర్27: విజయవాడ స్వరాజ్ మైదానంలో అంబేద్కర్ స్మృతివనం, అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులపై క్యాంపు కార్యాలయంలో సీఎం వైయస్.జగన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ అంబేద్కర్ స్మృతివనం నిర్మాణం చారిత్రాత్మకమైనదన్నారు. ఇది అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుగా అభివర్ణించారు. సామాజిక న్యాయస్ఫూర్తికి ప్రతిబింబంగా నిలిచే ప్రాజెక్ట ఇదన్నారు. రాజ్యాంగ ఔన్నత్యం, ప్రజాస్వామ్య విలువలకు ప్రేరణగా నిలిచే గొప్ప కట్టడం ఇదన్నారు. ప్రజల మధ్య ఐక్యత, సుహృద్భావ వాతావరణాన్ని, సామరస్యాన్ని పెంపొందించడంలో ఈ ప్రాజెక్టు కీలకపాత్ర పోషిస్తుందన్నారు. :నిర్ధేశించుకున్న గడువులోగా అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం పనులను పూర్తి చేయాలన్నారు. స్మృతివనం, విగ్రహం ప్రారంభించేనాటికి ఒక్క పని కూడా పెండింగ్‌లో ఉండకూడదన్నారు. వచ్చే రిపబ్లిక్‌డే నాటికి పూర్తయ్యే విధంగా... పనులు చేపడుతున్నామని సీఎంకు అధికారులు తెలిపారు. జనవరి 15 నాటికి పనులు పూర్తి చేస్తామని తెలిపారు. జనవరి 24న ప్రారంభోత్సవానికి అంబేద్కర్ విగ్రహం, స్మృతివనాన్ని సిద్ధం చేస్తామని అధికారులు అన్నారు. కన్వెన్షన్ సెంటర్ పనులు కూడా పూర్తి కావాలన్న సీఎం,.కన్వెన్షన్ సెంటర్‌లో మౌలిక సదుపాయాలును పక్కాగా ఏర్పాటు చేయాలని ఆదేశ ఇచ్చారు. స్మృతివనం ప్రాంగణమంతా పచ్చదనం ఉట్టిపడేలా మంచి ఉద్యానవనాన్ని తీర్చిదిద్దాలని జగన్ ఆదేశించారు. నడక దారి పొడవునా గ్రీనరీ ఉండేలా చూడాలని ఆదేశం ఇచ్చారు. .పనులు నిర్ధేశించుకున్న గడువులోగా కచ్చితంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఆ మేరకు నిరంతరం పనుల పర్యవేక్షణ జరగాలన్నారు. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పనుల పురోగతిని సీఎంకు అధికారులు వివరించారు. .స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ కాన్సెప్ట్‌గా అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం ఏర్పాటు చేస్తున్నారు. . అంబేద్కర్ విగ్రహం పీఠం ఎత్తు 81 అడుగులు. విగ్రహం ఎత్తు 125 అడుగులు.కృష్ణలంక ప్రాంతంలో నిర్మించిన రక్షణ గోడ పొడవునా 1.2 కిలోమీటర్ల సుందీకరణ పనులపై పలు ప్రతిపాదనలను సీఎంకు వివరించిన అధికారులు.పార్క్, వాకింగ్ ట్రాక్ వంటివి ఏర్పాటు చేస్తున్నట్టు సీఎంకు అధికారులు వివరించారు. పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొట్టు సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్, మేరుగు నాగార్జున, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై.శ్రీలక్ష్మి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పచ్చ పైత్యం తారాస్థాయికి చేరి ఇలాంటి తప్పుడు కథనాలు: సజ్జల ఫైర్



తాడేపల్లి: అవినీతికి తావు లేకుండా లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.మహానేత వైఎస్సార్ అడుగు జాడల్లో సీఎం జగన్ ముందుకు వెళ్తున్నారని తెలిపారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా పథకాలు అమలు చేశామని పేర్కొన్నారు.ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి అమలు చేసిన నాయకుడు సీఎంజగన్ అని సజ్జల తెలిపారు. అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించారని చెప్పారు. సీఎం జగన్ సంక్షేమ పాలనను ప్రజలు గమనించారని, మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేశామని పేర్కొన్నారు. తూతూమంత్రంగా కాదు.. పక్కాలు అమలు చేసిన నేత సీఎం జగన్‌దేనని ప్రశంసించారు.ఎల్లో మీడియా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తోందని సజ్జల మండిపడ్డారు. న్యూస్‌ను న్యూస్‌లా ఇవ్వకుండా సీఎం జగన్‌పై విషం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్లోమీడియా టీడీపీ కరపత్రం స్టేజ్ దాటిపోయిందని వ్యంగ్యస్త్రాలు సంధించారు. వంద పథకాలు ఆపామంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ఏమున్నాయని ప్రశ్నించారు. అర్హత ఉన్న వారికి ఎక్కడైనా పథకం ఆగిందా చెప్పాలంటూ చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లకు సవాల్ విసిరారు.'2014-18 మధ్య చంద్రబాబు ప్రజలకు ఏం చేశారు. టీడీపీ పెట్టిన వంద పథకాలు ఆపారంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. నాడు కనీసం ఒక పథకాన్ని అయినా బాబు పూర్తిగా అమలు చేశారని చెప్పగలరా?. టీడీపీ నేతలు బరితెంగించారు. గతంలో ఉచితంగా ఇసుక అని చెప్పారు. ఇసుక ఉచితమైతే దెందలూరు ఎమ్మెల్యే ఎమ్మార్వోతో ఎందుకు అలా ప్రవర్తించారు.ఇసుక ఉచితమైతే.. జేసీబీలు ఎవరు పెట్టారు. ఎన్‌జీటీ వంద కోట్ల పెనాల్టీ ఎందుకు వేసింది. చంద్రబాబు పెట్టిన పథకాలు ఉంటే కదా జగన్ వచ్చి తీసివేయడానికి.

# ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం

### యువతకు క్రీడల్లో అవకాశాలు: సిఎం జగన్

అమరావతి,నవంబర్27 : మన రాష్ట్రంలోనే అతిపెద్ద రాష్ట్ర వ్యాప్త క్రీడా టోర్నమెంట్ 'ఆడుదాం ఆంధ్ర'.. ఈ కార్యక్రమాన్ని ప్రకటించటంపై సంతోషిస్తున్నానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ట్వీట్ చేశారు. రాష్ట్రంలోని ప్రతి సచివాలయం పరిధిలో మ్యాచ్‌లు నిర్వహించబడుతున్నాయి. మన యువతకు అత్యుత్తమ అవకాశం ఉంటుంది. వారి క్రీడా ప్రతిభను పెంపొందించడానికి ఈ కార్యక్రమం రూపొందించ బడింది. మన దేశపు తదుపరి క్రీడా ఛాంపియన్‌లుగా మారండి. ఇప్పుడే పేరు నమోదు చేసుకోండి అంటూ ముఖ్యమంత్రి ట్విట్టర్‌లో పేర్కొన్నారు. రాష్ట్రంలో 'ఆడుదాం-ఆంధ్ర' క్రీడా పోటీల విజేతలకు ప్రభుత్వం భారీగా నగదు బహుమతులు ప్రకటించింది. గ్రామ, వార్డు సచివాలయ స్థాయి నుంచి ఐదు దశల్లో పోటీలను నిర్వహించనుంది. ప్రతి దశలోనూ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడంతో పాటుగా విజేతలను సర్టిఫికెట్స్, మెమెంటోలు, నగదు పురస్కారాలతో సత్కరించనుంది. క్రీడా చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో 15ఏళ్లు పైబడిన వయస్కులు అందరూ పోటీల్లో భాగస్వాములయ్యేలా 'ఓపెన్ మీట్'ను చేపడుతున్నది.

# కాకినాడలో వైద్యుడి ఆత్మహత్యకు జగన్‌దే బాధ్యత

### వైసిపి నేతల భూదాహానికి ఇంకెంతమంది బలి కావాలి
### టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆగ్రహం



అమరావతి,నవంబర్27(ఆర్ఎన్ఎ): కాకినాడలో యువ వైద్యుడు శ్రీ కిరణ్ (33) ఆత్మహత్య కు సీఎం జగన్ రెడ్డిదే బాధ్యతని, వైసీపీ నేతల భూ దాహనికి ఇంకెంతమంది బలికావాలంటూ తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. ఈ ఘటనపై స్పందించిన ఆయన సోమవారం ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ.. వైద్యుడి తల్లికి వైసీపీ గూండాలు బెదిరించడం దుర్మార్గమని, కాకినాడలో యువ డాక్టర్ ఆత్మహత్యపై ఏం సమాధానం చెప్తారని ప్రభుత్వాన్ని నిలదీశారు. భూ కబ్జాలు చేయడం, దోచుకుని దాచుకోవడంలో జగన్మోహన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుంటున్న వైసీపీ నేతలు ఎంతకైనా బరితెగిస్తున్నారని అచ్చెన్నాయుడు మండిపడ్డారు.

# రాష్ట్రంలో మంత్రులకు కౌంట్ డౌన్ మొదలైంది



### సైకో జగన్‌కు ఎక్స్‌పైరీ డేట్ ఫిక్స్
### కుట్రలతో చంద్రబాబును జైలుకు పంపారు
### మంత్రుల అవినీతిని జైలకు పంపిస్తాం
### కోనసీమలో తిరిగి ప్రారంభమైన లోకేశ్ యువగళం



అంబేద్కర్ కోనసీమ,నవంబర్27): రాష్ట్రంలో మంత్రులకు కౌంట్ డౌన్ మొదలైందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. కోనసీమ జిల్లా రాజోలు మండలం తాటిపాకలో నిర్వహించిన బహిరంగ సభల్లో ఆయన మాట్లాడారు. తాను ఏ తప్పూ చేయలేదు కనుకే మళ్లీ ఇక్కడ నిలబడ్డానని పేర్కొన్నారు. 'టీడీపీ అధినేత చంద్రబాబును జైలుకు పంపితే నా పాదయాత్ర ఆగుతుందని అనుకున్నారు. వైసీపీ నేతలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా పాదయాత్ర ఆగదు. వ్యవస్థలను మేనేజ్ చేసి 53 రోజులు చంద్రబాబును జైల్లో పెట్టారు. నాపై కూడా సీఐడీ కేసులు పెట్టారు. ఇప్పటి వరకూ 6 కేసులు పెట్టినా ఒక్క ఆధారం లేదు. స్కిల్ కేసులోనూ ఒక్క ఆధారం చూపలేకపోయారు. ఆనాడు పవన్ కల్యాణ్ వస్తుంటే ఎలా అడ్డుకున్నారో చూశాం. ఎన్ని కేసులు పెడతారో పెట్టుకోండి. అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లించే బాధ్యత నేను తీసుకుంటా.' అని లోకేశ్ వ్యాఖ్యానించారు. స్కిల్ కేసులో తమ పార్టీ ఖాతాలోకి డబ్బు వచ్చిందని నిరూపించగలరా.? అంటూ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. వైసీపీ నేతలు అన్న క్యాంటీన్లపైనా కేసులు పెడతారని, ఏం చేసినా వెనక్కు తగ్గేది లేదని స్పష్టం చేశారు. సైకో జగన్‌కు ఎక్స్ పైరీ డేట్ ఫిక్స్ అయ్యిందని.. మూడు నెలల్లో సైకో పిచ్చాసుపత్రికి ప్యాకప్ అంటూ నారా లోకేష్ వ్యాఖ్యలు చేశారు. సోమవారం రాజోలు నియోజకవర్గం పొదలాడలో 210వ రోజు పాదయాత్రను యువనేత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువగళం పాదయాత్రకు 79 రోజులు బ్రేక్ ఇచ్చినందుకు క్షమించాలన్నారు. పాదయాత్రలో అన్ని వర్గాల వారిని కలిసి వారి సమస్యలు తెలుసుకున్నానని.. టీడీపీ - జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే అందరి కష్టాలు తీరుస్తానని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. ప్రతి వంద కిలోమీటర్ల పాదయాత్రకు గుర్తుగా ప్రత్యేక హామీలు ఇచ్చానన్నారు. వైసీపీ నాయకుల అవినీతిని భయటపెట్టానని.. ఒక్క ఛాన్స్ పేరుతో జగన్ చేస్తున్న దోపిడీ భయటపెట్టానని చెప్పారు. పాదయాత్ర మొదలుపెట్టిన మొదటి రోజు నుంచే సైకో జగన్ అడ్డుకోవడానికి స్కెచ్‌లు వేశారన్నారు. అన్న ఎన్టీఆర్ ఇచ్చిన గొంతు ఆపే మగాడు పుట్టలేదని... ముందే చెప్పా సాగనిస్తే పాదయాత్ర... అడ్డుకుంటే దండయాత్ర అని యువనేత హెచ్చరించారు. చంద్రబాబును అరెస్ట్ చేసి యువగళం పాదయాత్రను సైకో జగన్ ఆపారని మండిపడ్డారు. చంద్రబాబును చూస్తే సైకోకు భయమని.. సొంత అమ్మని, చెల్లిని చూసినా జగన్‌కు భయమే అని వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబుపై అనేక కేసులు పెట్టారని మండిపడ్డారు. పార్టీ అకౌంట్‌లోకి రూ.27 కోట్లు వచ్చాయంటున్నారని.. అరేయ్ ఫూల్స్ అవి తమ కార్యకర్తలు సభ్యత్వం కోసం చెల్లించిన రుసుము అంటూ విరుచుకుపడ్డారు.

# ఆడుదాం ఆంధ్రా ద్వారా క్రీడాప్రతిభకు అవకాశాలు

### జిల్లాలో 605 సచివాలయాల పరిధిలో 245 క్రీడా మైదానాల్లో ఆడుదాం ఆంధ్రా పోటీలు
### ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల విజవంతానికి కృషిచేయండి
### అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్

విజయవాడ,నవంబర్27:క్రీడాకారుల్లో దాగియున్న ప్రతిభను వెలికితీసి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దేంకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు విజయవంతానికి కృషిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ అధికారులను కోరారు. కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారుల్లో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పోటీలను నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని 605 సచివాలయాల పరిధిలో 245 క్రీడా మైదానాల్లో క్రికెట్, వాలీబీల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ వంటి ప్రముఖ క్రీడలతో పాటు స్థానిక ప్రాధాన్యమున్న క్రీడలకు సంబంధించిన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించేందుకు క్రీడాకారుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. ప్రతి గ్రామం నుంచి ఏదో ఒక క్రీడలో క్రీడాకారులు తప్పనిసరిగా పోటీలో పాల్గొనేలా చేయాల్సిన బాధ్యతను స్థానిక అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. క్రీడాకారులు 1902 నంబర్‌కు కాల్‌చేసి లేదా తమ సమీపంలోని సచివాలయం నందు రిజిస్ట్రేషన్ చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడలకు సంబంధించి నియోజకవర్గ స్థాయిలో రూ. 35 వేలు ప్రథమ బహుమతి, రూ. 15 వేలు ద్వితీయ బహుమతి, రూ. 5 వేలు తృతీయ బహుమతిని.. జిల్లాస్థాయిలో రూ. 60 వేలు ప్రథమ, రూ. 30 వేలు ద్వితీయ, రూ. 10 వేలు తృతీయ బహుమతిగానూ రాష్ట్రస్థాయిలో రూ. 5 లక్షలు ప్రథమ, రూ. 3 లక్షలు ద్వితీయ, రూ. 2 లక్షలు తృతీయ బహుమతులుగా క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలను అందజేయనున్నట్లు తెలిపారు.

# సంపాదకీయం

మంగళవారం 28-11-2023

## మన ఓటు ముమ్మాటికీ వజ్రాయుధమే !

భారత ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలన్నా..పటిష్టం కావాలన్నీ ప్రజలు తప్పనిసరిగా ఓటు వేయడం అలవాటు చేసుకోవాలి. అలాగే అవినీతిని ప్రోత్సభించరాదు. మనం అవినీతికి పాల్పడి, డబ్బులకు లొంగితే మన నాయకులు అంతకు వందరెట్లు అవినీతికి పాల్పడుతారని గుర్తించాలి. అవినీతి రహితం అన్నది మన నుంచే మొదుల కావాలి. డబ్బులు తీసుకుని, మందు పుచ్చుకుని, కానుకలు స్వీకరించడం ద్వారా ఓటేసే స్థితికి దూరంగా ఉండాలి. రాజకీయ పార్టీలు ఎలాంటి ప్రలోభాలకు పాల్పడకుండా ప్రజలే కట్టడి చేయాలి. ఇకపోతే మన ఓటు వల్లే ప్రభుత్వాలు ఏర్పడుతాయని గుర్తించాలి. పథకాల పేరుతో బురిడీలు కొట్టించే వారికి బుద్ధి చెప్పాలి. రాష్ట్ర అభివృద్దిని కాంక్షించే వారికి మాత్రమే పగ్గాలు అందించాలి. అందుకు మనమంతా చైతన్యం కావాలి. కొద్దో గొప్పో డబ్బుకు ఆశపడితే ఐదేళ్ల పాటు మనపై స్వారీ చేస్తారు. పంచిన డబ్బుకు వందింతలు సంపాదించుకునేందుకు అక్రమాలకు పాల్పడతారు. పాలకులను అవినీతికి దూరం చేయాలంటే ధనస్వామ్య రాజకీయా లను దూరం చేయాలి. స్వేచ్ఛగా ముందు ఓటేయడం అలవాటు చేసుకోవాలి. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాల్సి ఉంది. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు అవినీతికి పాల్పడకుండా ఓటేయడం ద్వారా పెద్దలు ఆశించిన రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలి. తెలంగాణలో ఈ నెల30న జరుగుతున్న ఎన్నికల్లో ముఖ్యంగా యువత ఉత్సాహంగా పాల్గొనాలి. ఓటర్లు తమకు సెలవు ఉంది కదా అని ఓటింగ్‌లో పాల్గొనకపోవడం ఓ రకంగా దేశద్రోహంగా పరిగణించాలి. భారత రాజ్యాంగ పీఠికలో పొందుపర్చిన మేరకు భారత్‌లో ప్రజలదే సార్వభౌమాధికారం. అందుకే వజ్రాయుధం కంటే శక్తివంతమైన ఓటు అనే హక్కు కల్పించాం. భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలి. ప్రపంచ దేశాలతో పోలిస్తే గొప్ప రాజ్యాంగం మనది. అధికారానికి మూలం ప్రజలని చాటుతూ సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ప్రకటించుకున్నాం. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, ఐక్యత, సమగ్రతతో ఉండాలంటూ పేర్కొన్న రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న ఆమోదించుకున్నాం. అందుకే ప్రతి సంవత్సరం ఈ రోజున రాజ్యాంగ దినోత్సవం జరుపుకొంటున్నాం. ఇంతటి సమున్నత రాజ్యాంగం సక్రమంగా అమలు కావాలంటే సమర్థమైన, నిస్వార్థమైన పాలకులు రావాలి. అలాంటి వారిని ఎన్నికుని పగ్గాలు అప్పగించే బాధ్యత ప్రజలదే. తమ విలువైన ఓటును వేయడం ద్వారా సమర్థ పాలనకు అవకాశం కల్పించాలి. ఓటు ద్వారా ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు పాలించాలన్నదే మన రాజ్యాంగం లక్ష్యం. ప్రతి ఐదేళ్లకు ఒకసారి జరిగే ఎన్నికల్లో ఓటేయకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నినదిస్తే సరిపోదు.ఎక్కువ విద్యావంతులు, ఉద్యోగులున్నప్పటికీ ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ ఓటింగ్‌లో మాత్రం ఆసక్తి చూపడం లేదు. తక్కువ సంఖ్యలో ప్రజలు ఓటింగ్‌లో పాల్గొంటున్నారు. ఈ ఎన్నికల్లో కనీసం 90 శాతానికి ఓటింగ్‌ను పెంచి ప్రజాస్వామ్యాన్ని గెలిపించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైనా ఉంది. ఓటు హక్కు ద్వారా మనం మీసం మెలేయాలే తప్ప అమ్ముడుపోయి బానిసలు కాకూడదు. నిర్ణయం మన చేతుల్లోనే ఉందన్న సత్యాన్ని విస్మరించరాదు. ఓటును సద్వినియోగం చేసుకోవడం ద్వారా పేద, ధనిక అసమానతలు, మత ప్రాధాన్యం లేని సమాజం కోసం ప్రజలందరూ కృషిచేయాలి. ఇందుకోసం పోటీ పడుతున్న అభ్యర్థుల కులం, మతం కాకుండా వారి నిజాయతీని చూసి ఓటేయాలి. పౌరులందరూ స్వేచ్ఛగా జీవించాలని, సమానత్వంతో మెలగాలని, సోదరభావం పెంపొందించుకోవాలని, ఐక్యతతో కలిసి జీవించాలని రాజ్యాంగంలో పొందు పరిచారు. ఈ భావన అందరిలో ఏర్పడాలంటే.. మంచి నాయకత్వం అవసరం. విద్వేషాలు పెంచేవారిని దూరంగా ఉంచాలి. రాగద్వేషాలకు, పార్టీలకు అతీతంగా ఉండి ప్రజలందరినీ సమానంగా ఆదరించే నాయకత్వాన్ని ఈ ఎన్నికల్లో ఎన్నుకొని రాజ్యాంగం స్ఫూర్తిని చాటడం ద్వారా భారత పౌరులందరం ఒకటేనని చాటాలి. ఇందుకు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలి. ఎన్నికల్లో అందరూ సమానమనే భావనతో ప్రతి ఒక్కరికీ పోటీచేసే అవకాశం రాజ్యాంగం కల్పించింది. ఈ ఎన్నికల్లో యువత ఎక్కువగా పాల్గొనడం సంతోషం. అదే ఉత్సాహంతో ఓటింగ్‌లో పాల్గొని సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలి. కుల, మతాల మధ్య సామరస్యం పాటిస్తూ సమానత్వం తీసుకురావడం, స్త్రీ, పురుషుల మధ్య ఆర్థిక సమానత్వం సాధించడం, ప్రజలందరికీ ఓటు వేసే హక్కు, ఎన్నికల్లో పాల్గొనే హక్కు, గెలుపొందే హక్కు, ప్రభుత్వం ఏర్పాటు చేసే హక్కును రాజ్యంగం కల్పించింది. ఓటింగ్‌లో పురుషుల కంటే స్త్రీలు ముందుంటున్నారు. ఓటింగ్‌లో ఇదే స్ఫూర్తిని మరింత పటిష్టంగా కొనసాగించాలి.ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని అధికారులు ఇప్పటికే ప్రకటించారు. ఓటరు కార్డు లేని వారు ఏదైనా ఒక గుర్తింపు కార్డును చూపించవచ్చు. ఇందుకు పట్టణం, పల్లె అన్న తేడా లేకుండా ప్రజలంతా తమ ఓటును వినియోగించుకునేందుకు ముందుకు రావాలి. ప్రజలే కార్యశూరులు కావాలి. ఓటు వేయడం అన్నది హక్కుగా, బాధ్యతగా స్వీకరించాలి. అవినీతి నేతలను ఓడించడం ద్వారా వారికి బుద్ధి చెప్పాలి.

# పారదర్శకతతో ఓటర్ల జాబితా సిద్ధం చేయండి



---- ఎలక్టోరల్ అబ్జర్వర్ మురళీధర్ రెడ్డి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 27 – ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పులకు సంబంధించి పక్కా రికార్డులు నిర్వహించాలని ఎలక్టోరల్ అబ్జర్వర్, ఏపియంఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ మురళీధర్ రెడ్డి అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఈఆర్ఓ, ఎఈఆర్ఓ లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ తో కలిసి ఓటర్ల జాబితా సవరణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈఆర్ఓ, ఎఈఆర్ఓ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలక్టోరల్ అబ్జర్వర్, ఏపియంఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పుల సవరణలకు సంబంధించి ఎలాంటి చిన్న పొరపాట్లకు తావివ్వకుండా పక్కా రికార్డులు నిర్వహించాలని ఈఆర్ఓ, ఎఈఆర్ఓ లను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తు.చ తప్పక వంద శాతం పాటిస్తూ ప్రొసీజర్ ప్రకారం తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించాలన్నారు. ఓటర్ల జాబితాలో కరెక్టే ఉన్నప్పటికీ ప్రొసీజర్ ఫాలో కాకపోవడం వల్ల ఇటీవలే ఇద్దరు అధికారులను కూడా సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. రోల్ అబ్జర్వర్ గా తాను రాజకీయ పార్టీల ప్రతినిధులతోనూ, ఈఆర్ఓ, ఎఈఆర్ఓ లతో మొదటి సమావేశం నిర్వహిస్తున్నానని వచ్చే సమావేశాలలో క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితా పరిశీలిస్తానన్నారు. వచ్చిన క్లెయిమ్స్ అన్నింటిని పెండింగ్ లో పెట్టుకోకుండా ఎప్పటికప్పుడు ప్రొసీజర్ ప్రకారం క్లియర్ చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా సహకరించాలని కోరారు. ఓటర్ల జాబితాలో నమోదుకు సంబంధించి 100, తొలగింపులకు సంబంధించి 100, చేర్పులు మార్పులకు సంబంధించి 50 క్లెయిమ్స్ ను ర్యాండముగా తనిఖీ చేస్తానన్నారు. ప్రొసీజర్ ఫాలో కాకుండ పక్కా డాక్యుమెంటేషన్ లేకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. ఎలాంటి చిన్న తప్పులు జరిగినా ఎన్నికల సంఘం సీరియస్ గా తీసుకుంటుందని. ఈ మేరకు సంబంధిత ఈఆర్ఓ, ఎఈఆర్ఓలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పారదర్శకమైన తప్పులు లేని ఓటర్ల జాబితాను తయారు చేయాలన్నారు..వైయస్సార్ సిపి పార్టీ తరఫున అమృతరాజ్, తెలుగుదేశం పార్టీ తరఫున శివరామిరెడ్డి, సిపిఎం పార్టీ తరపున నరసింహ, కాంగ్రెస్ పార్టీ తరఫున సయ్యద్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు .

# వడ్డెరలు ఐకమత్యంగా అభివృద్ధి చెందాలి

చల్లా వెంకటేశ్వర్లు వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 27 – నంద్యాల వడ్డెరలు ఐకమత్యంగా అభివృద్ధి చెందాలని వడ్డెర సేవ సంగం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీకాంతయ్య. చల్లా వెంకటేశ్వర్లు . పిలుపునిచ్చారు. సోమవారం మహానంది క్షేత్రంలో కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా వడ్డెర సేవ సంగం రాష్ట్ర నాయకులు భక్తుల లక్ష్మీకాంతయ్య శ్రీరాములు మహానంది



అన్నదాన సేవా సమితి అధ్యక్షులు వెంకటేశ్వరరావు. ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్లా వెంకటేష్. డైరెక్టర్ రామసుబ్బయ్య. కమిటీ సభ్యులు మధు శేషగిరిరావు శివన్న శివయ్య వడ్డే ఓబన్న సేవ అధ్యక్షులు బాల నరసింహుడు బండి రాజు చల్లా మదిలేటి వడ్డెర సంగం నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు చక్రీధర్ జనసేన పార్టీ నాయకురాలు వడ్డే అరుణాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహానంది మహా క్షేత్రం లో వడ్డెర కార్తిక వన మహోత్సవంలో కార్యక్రమానికి వందల సంఖ్యలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని వడ్డెరలు ఐకమత్యంగా ఉన్నారు అనడానికి ఇదే నిదర్శనమని అన్నారు. రాజకీయ రిజర్వేషన్లను ఇవ్వాలని లేని పక్షంలో వడ్డెరుల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. మహానంది క్షేత్రంలో వడ్డెరల అన్నదాన సత్రం నిర్మాణానికి ఆర్థిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంపంగి శివ భాస్కర్ పలుకూరు వైఎస్ఆర్ ఉపాధ్యక్షులు శివ కృష్ణ మహిళలు చంద్రికమ్మ యనమల మాధవి కోటేశ్వరమ్మ వల్లెపు బాల అంకమ్మరావు మహానంది అన్నదాన సేవా సమితి వారు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రబీ పంట కు నీరు లేదు

---యస్. వెంకట రమణయ్య.

జిల్లా జలవనరుల శాఖ అధికారి తెలుగుగంగ

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 27 - . నంద్యాల జిల్లా లోని తెలుగు గంగ కాలువ. మరియు కర్నూలు – కడప కాలువ మరియు శ్రీశైలంకుడిగట్టు కాలువకు రబీ పంటకు నీరు ఇవ్వడం



లేదని జిల్లా జలవనరుల శాఖ అధికారి యస్ రమణయ్య సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ 25-11-2023 తేదిన జిల్లాకలెక్టర్ నంద్యాల వారి కార్యాలయము నందు ఉమ్మడి నీటిపారుదల మరియు వ్యవసాయశాఖ సలహామండలి సమావేశము జరిగినది . ఈ సమావేశములో నంద్యాల జిల్లా లోని వివిధజలాశయములలో వున్న నీరును సమర్ధవం తముగా వినియోగిఒచుకుంటూ ప్రస్తుతమువేసుకున్న పంటలకు మాత్రమే తెలుగు గంగ కాలువకు నవంబరు నెల ఆఖరు వరకు,కర్నూలు-కడప కాలువకు డిసెంబర్ నెల 10 వ తారీకు వరకు, శ్రీశైలం కుడిగట్టు కాలువకుడిసెంబర్ నెల ఆఖరు వరకు నీరు ఇవ్వడం జరుగుతుందన్నారు. మరియు ప్రస్తుత సంవత్సరమురబీ పంటకు తెలుగు గంగ కాలువ, కర్నూలు -కడప కాలువ మరియు శ్రీశైలం కుడిగట్టుకాలువ క్రింద నీరు ఇవ్వబడదని తీర్మానము చేసారని తెలిపారు . ఈ విషయము ప్రాజెక్టుల క్రింద వున్న ఆయకట్టు రైతులు గమనించాలని కోరారు

## రుద్రాభిషేకం,నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పి మురళీ మోహన్ రెడ్డి



కోసిగి,నవంబర్ 27(విభారె న్యూస్) కోసిగి మండల ఇంచార్జీ పి మురళీ మోహన్ రెడ్డి కార్తీక పౌర్ణమి పురష్కరించుకొని సోమవారం మండల పరిధిలోని జంపాపురం శ్రీ బసవేశ్వర దేవాలయం యందు చేపట్టిన రుద్రాభిషేకం,మహామంగళ హారతి కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం కోసిగి మండల వీరశైవ లింగాయిత్ సంఘం అధ్యక్షులు బుకిటి వీరేష్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా మురళీ రెడ్డి పాల్గొని, అల్పాహారం స్వీకరించారు. ఈకార్యక్రమంలో యంపీపీ ఈరన్న, ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షులు యన్ నర్సింహులు, మహాంతేష్ స్వామి,బుళ్ళి నర్సింహులు,బసిరెడ్డి,అయ్యప్ప, గ్యాంగ్ ఈరన్న,చిన్న బసిరెడ్డి, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు లో 1800 మంది కి వడి బియ్యం.



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 27- పాణ్యం మండలం కొత్తూరు శ్రీ సుబ్రమణ్యం స్వామి దేవాలయంలో సోమవారం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అధ్వర్యంలో సంతాన వ్రత పూజ కు 3600మంది భక్తులు హాజరు ఐయ్యారని ఈఓ రామకృష్ణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ , ప్రధాన పూజారులు నారాయణ,సురేష్ శర్మ ల అధ్వర్యంలో పూజలు నిర్వహించామని అన్నారు .900మంది సంతానం లేని మహిళలలకు ,వీరికి సహాయకులు గా వచ్చిన మరో 900మంది మహిళలలకు మొత్తం 1800మందికి వడి బియ్యం పోసి శ్రీ సుబ్రమణ్య స్వామి అసిస్సులు అందజేసినట్లు చెప్పారు.వడి బియ్యం పూజను ప్రతి ఏడాది జరుపుతామని నారాయణ శర్మ, సురేష్ శర్మ లు తెలిపారు.

## అంతర్ రాష్ట్ర చైన్ స్నాక్స్ ముఠా అరెస్ట్..



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 27 .. అంతర్ రాష్ట్ర చైన్ స్నాక్స్ ముఠాను జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం అరెస్టు చేశారు. ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని వీరి వద్ద నుంచి 24 తులాల బంగారం ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై మొత్తం 10 కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన మోహన్ నాయక్, శ్రీకాంత్, ఆన్సర్ అలీ లు కలిసికట్టుగా ఒంటరిగా వెళ్తున్న మహిళల మెడలో నుంచి బంగారు ఆభరణాలను బైకులపై వచ్చి అపహరించేవారు. తర్వాత పోలీసులకు చిక్కకుండా వివిధ రకాలుగా ప్రయత్నం చేసేవారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా దృష్టి పెట్టి వీరిని ఆత్మకూరు సమీపంలోని భానుముక్కల టర్నింగ్ వద్ద అరెస్టు చేశారు. వీరిని అరెస్టు చేయడంలో కీలకంగా వ్యవహరించిన ఆత్మకూరు డిఎస్పి శ్రీనివాసరావు, సిఐలు నాగభూషణరావు, విజయ భాస్కర్, ప్రకాష్ తదితలను ఎస్పీ అభినందించారు

## కార్తీక పౌర్ణమి సందర్బంగా అన్నదానం...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :-నవంబర్ 27 కార్తీక మాసంలో అన్నదానం చేయడమనేది మహా పుణ్య కార్యమని డోన్ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు తిరువీధి రవీంద్రనాథ్, నల్లగట్ల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం నాడు కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో డోన్ ప్రభుత్వ



ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం చేపట్టి గర్భిణీలకు, బాలింతలకు, వైద్యం కోసం వచ్చిన పల్లె ప్రజలకు ఆహారాన్ని అందించి వారి ఆకలి తీర్చారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్నదానం చేయించిన దాతలు తిరువీధి ఉషారాణి తిరువీధి రవీంద్రనాథ్ దంపతులకు స్ఫూర్తి సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సభ్యులు మధు, అంజి యాదవ్, వసంత్, హాసన్ తదితరులు పాల్గొన్నారు

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధనవంత్రి హాల్లో ఆరోగ్యశ్రీ మరియు ఈ హాస్పటల్ అన్ని విభాగాల హెచ్వోడీస్ లతో సమీక్ష సమావేశం గురించి.

ఆసుపత్రి సూపరింటెండెంట్,డా.వి .వెంకటరంగా రెడ్డి, మాట్లాడుతూ



:---కర్నూలు, విభరె న్యూస్ నవంబర్ 27 : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధనవంత్రి హాల్ లో వివిధ విభాగాల హెచ్ ఓ డి ఎస్ తో ఆరోగ్యశ్రీ మరియు ఈ హాస్పటల్ లపై సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు.?ఆసుపత్రిలోని పలు విభాగాలలో ప్రతి వారం ఇచ్చే టార్గెట్లను పూర్తయిన అనంతరం ఆరోగ్యశ్రీ సేవలను మరింత పటిష్టంగా అమలు చేసిన పలు విభాగాల హెచ్.ఓ డీ లను అభినందించినట్లు తెలిపారు?ఆసుపత్రిలోని పలు మెడికల్ డిపార్ట్మెంట్ విభాగాల ఆరోగ్యశ్రీని మరింత ఇంప్రూవ్మెంట్ చేయాలి అని సంబంధించిన హెచ్చోడిలను ఆదేశించారు.?ఆసుపత్రి లో క్యాజువాలిటీ విభాగంలోని ఈ హాస్పటల్ పోర్టల్ నందు అప్లోడింగ్ ప్రాసెస్ ప్రారంభించాలని సంబంధించిన సంబంధిత సీఎంఓ మరియు హెచ్ ఓ డి లను ఆదేశించారు.?అన్ని ఎమర్జెన్సీ మరియు క్యాజువాలిటీ కేసుల కోసం న్యూ దయాగ్నస్టిక్ బ్లాక్లో 24/7 సి టీ సేవలను చేయడానికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.?కార్డియాలజీ విభాగం న్యూ క్యాథ్ల్యాబ్ మరియు బ్లడ్ బ్యాంక్ న్యూ దయాగ్నస్టిక్ బ్లాక్ లో ప్రారంభోత్సవ కార్యక్రమానికి హెచ్ ఓ డి లు మరియు వైద్య సిబ్బంది హాజరు కావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్, డా.సుధాకర్, కర్నూలు వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్, డా.హరి చరణ్, ఆసుపత్రి సి ఎస్ ఆర్ ఎం ఓ, డా.వెంకటేశ్వరరావు, డిప్యూటీ సి ఎస్ ఆర్ ఎం ఓ డా.హేమనలిని, హెచ్వోడీస్, డా.శ్రీనివాసులు డా.సీతారామయ్య, డా. శ్రీలక్ష్మి బాయ్, డా.రాధరాణి, ఆర్ ఎం ఓ డా.వెంకటరమణ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివబాల నగాంజన్, తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.వి .వెంకటరంగా రెడ్డి, తెలిపారు.

# జొన్నగిరి ప్రాంతంలో వజ్రాల వేట

కర్నూలు, నవంబర్ 27, ఆంధ్రప్రదేశ్లో ఒక మహిళకు అదృష్టం వరించింది. ఈ దెబ్బతో లక్షాధికారిగా మారిపోయింది. దీనికి కారణం మాత్రం కూలీ పని చేస్తూ జీవనం గడపడమే. అదేంటి కూలి పని చేసుకునే మహిళ లక్షలకు అధిపతి ఎలా అయిందనే అనుమానం మీలో కలుగుతోంది కదూ. అయితే ఈ స్టోరీ చూసేయాల్సిందే. జొన్నగిరి ప్రాంతంలో వజ్రాల వేట కొనసాగుతోంది. దీని కోసం స్థానికులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా ప్రజలు క్యూ కడుతున్నారు. వజ్రాల కోసం రోజుల తరబడి పొలాల్లోనే వెతుకులాట ప్రారంభించారు.కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండలం జొన్నగిరిలో రైతు తన పొలంలో కంది పంట సాగు చేస్తుండగా, కొత్తగా ఉన్న రాయి దొరికింది. అలా దొరికిన రాయిని జొన్నగిరికి చెందిన వజ్రాల వ్యాపారికి చూపించగా అది వజ్రం అని ఆ రైతుకు చెప్పడంతో అతని ఆనందానికి హద్దులు లేకుండా పోయింది. అందరు తమ పరిధిలో వజ్రాలు దొరుకుతున్నాయి అంటే అదృష్టం ఉండాలి అనుకునే వాడిని.. ఆలాంటి తనకే వజ్రం దొరకడం చాలా సంతోషంగా ఉందని ఆ రైతు ఆనందం వ్యక్తం చేశారు.దానిని వజ్రాల వ్యాపారి 6 లక్షల రూపాయలకు కొనుగోలు చేశారు. తనకు రెండు ఎకరాలు పొలం ఉందని కొందరు రైతులు జొన్నగిరి, పగిడిరాయి, కొత్తూరు,పెరవలి ప్రాంతాల్లో వజ్రాలు దొరుకుతున్నాయి అంటే నేను చాలాసార్లు అన్వేషించాను. అయితే నాకు ఎప్పుడు వజ్రం లభించలేదు. మొట్టమొదటిసారిగా పొలం పనులు చేస్తున్న నాకు రాయి కొత్తగా కనిపించడంతో ఆ రాయి తీసుకెళ్లి వజ్రాల వ్యాపారం చేసే వారికి చూపించాను. అతను ఇది వజ్రం అని తేల్చి ఆరు లక్షల రూపాయలు నగదు ఇవ్వడంతో రైతు ఆనందంలో మునిగిపోయారు.

# 5 గురికి ప్రాణదానం చేసిన మౌనిక

శ్రీకాకుళం, నవంబర్ 27, తాను చనిపోతూ అవయవదానం ద్వారా మరో అయిదుగురుకి ప్రాణదానం చేసింది శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఓ యువతి అనుకోని ప్రమాదంలో గాయపడి బ్రెయిన్ డెడ్ అయిన శ్రీకాకుళం జిల్లాకు చెందిన మౌనిక అవయవ దానానికి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చిన తీరు ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచింది. గ్రీన్ చానల్ ను ఏర్పాటు చేసుకుని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు మౌనిక ఆర్గాన్స్ ను తరలించే కార్యక్రమం జిల్లాలో ఆదివారం జరిగింది. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం కొత్త పేట గ్రామానికి చెందిన బొడిగి మౌనిక. శ్రీకాకుళం నగరంలోని రైతుబజార్ కు సమీపంలో ఉన్న సచివాలయంలో వి.ఆర్.వో గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈనెల 22వ తేదీన శ్రీకాకుళం నగరంలోని డే అండ్ నైట్ కూడలికి సమీపంలోని వినాయక ఆలయం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వీఆర్వో మౌనిక తలకు బలమైన గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే అప్రమత్తమైన స్థానికులు వారి కుటుంబీకులకు సమాచారం అందించడంతో పాటు.. వైద్య చికిత్స అందేలా చేశారు. తొలుత శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రిలో, తదుపరి శ్రీకాకుళం మేడికవర్ ఆసుపత్రి, అనంతరం విశాఖపట్నం లోని అపోలో ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించినప్పటికీ అప్పటికే మౌనిక బ్రెయిన్ డెడ్ అయినట్టు వైద్యులు మౌనిక పరిస్థితిని ఆమె కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ క్రమంలో విశాఖ నుంచి తిరిగి శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రిలో మౌనికను చేర్పించారు. ఈ సమయంలో జెమ్స్ ఆసుపత్రి సిబ్బంది మౌనిక పరిస్థితిని మరోసారి ఆమె కుటుంబానికి తెలియజేసి.. అవయవధానం చేసే అవకాశంపై వారికి వివరించారు. మరికొందరి ప్రాణాలను కాపాడే అవకాశం ఉ ఒదని చెప్పగా అందుకు మౌనిక కుటుంబసభ్యులు అంగీకరించారు.ఓ వైపు తమ కుటుంబంలో విషాదం జరిగినా.. తమ కలల సౌధం కదలలేక మృత్యువుకు చేరువ అవుతున్న సమయంలోనూ వీఆర్వో కుటుంబం గొప్ప నిర్ణయం తీసుకుంది. తమ కుమార్తె మరణించినా.. మరో అయిదుగురుకి ప్రాణం ఇచ్చే అవకాశం ఉందని తెలుసుకుని మౌనిక అవయవాలను దానం ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు. మౌనిక తల్లితండ్రులు అంగీకారం తెలపడంతో బ్రెయిన్ డెడ్ అయిన ఆమె అవయవాలను తరలించేందుకు ఆదివారం నాడు శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రి నుండి గ్రీన్ చానల్ ఏర్పాటు చేశారు. చేసుకుని కొన్ని గంటల లోనే మౌనిక అవయవాలను తరలించారు.

# పెన్షన్లకే డబ్బులంతా....ఇక రోడ్డు ఎక్కడ

అనంతపురం, నవంబర్ 27, గ్రామాల్లో రోడ్లు బాగోలేవని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తే ఆయన పథకాలు ఆపేస్తే రోడ్లు వేయవచ్చని సమాధానం ఇచ్చారు. వైసీపీ ఎమ్మెల్యే తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కదిరి ఎమ్మెల్యే సిద్ధారెడ్డి దృష్టికి శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు మండలం చిన్నరామన్నగారి పల్లి వాసులు తీసుకెళ్లారు. అయితే ఆయన చెప్పిన సమాధానానికి వారంతా ఒక్కసారిగా షాక్కు గురయ్యారు. నియోజకవర్గంలో ప్రతి నెల రూ.15 కోట్లు ఫించన్లకే సరిపోతున్నాయని, రోడ్డు మరమ్మతులు చేయాలంటే వాటిని రద్దు చేయాలని చెప్పారు. అలా చేస్తే రోడ్లన్నీ అద్దంలా మెరిసిపోతాయని ఎమ్మెల్యే చెప్పారు. దీంతో గ్రామస్తులు విస్తుపోయారు. ఎమ్మెల్యే సిద్ధారెడ్డి చెప్పిన సమాధానంపై మాత్రం గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు కూడా పింఛన్లు ఇచ్చాయని, ఇప్పుడు మాత్రమే ఇస్తున్నట్లు ఎమ్మెల్యే మాట్లాడుతున్నారని మండిపడ్డారు. చిన్నరామన్న గారిపల్లిలో రోడ్లు అధ్వాన్నంగా మారాయని, తమ గ్రామానికి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తే ఆయన సమాధానం బోడిగుండుకి, మోకాలికి ముడి వేసినట్లుందని గ్రామస్తులు విమర్శలు కురిపిస్తున్నారు. ఇప్పటికైనా తమ గ్రామానికి వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. పట్టించుకోకపోతే వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేకు కచ్చితంగా బుద్ధి చెబుతామని చిన్నరామన్నగారి పల్లి వాసులు హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ లో రోడ్ల దస్థితిపై చాలా కాలంగా విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వం రోడ్లపై పెద్దగా నిధులు వెచ్చించడం లేదు. నిర్వహణకు కూడా పెద్దగా ఖర్చు పెట్టకపోతూండడంతో అధ్వాన్నంగా మారాయి. గ్రామాల్లో పరిస్థితులు మరింత దారుణంగా మారాయని విమర్శలు వస్తున్నాయి. చాలా గ్రామాల ప్రజలు ప్రజా ప్రతినిదుల వద్దకు వెళ్తే ఇలాంటి సమాధానాలే వస్తున్నాయి. రోడ్లు వేయాలంటే సంక్షేమ పథకాలు ఆపేయాలన్నట్లుగా మాట్లాడుతున్నారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు రోడ్ల వల్ల ఉపయోగపగేమేమిటని.. రోడ్లేస్తే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయా అని ప్రశ్నించారు.

# చంద్రబాబు భారీ స్కెచ్...



విజయవాడ, నవంబర్ 27, చంద్రబాబు పొలిటికల్ యాక్షన్ లోకి దిగనున్నారా? పవన్ కళ్యాణ్ తో కలిసి సంచలనం సృష్టించనున్నారా? పొత్తు తర్వాత ఇరు పార్టీల అధినేతలు తొలిసారిగా బహిరంగ సభలో పాల్గొనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. చంద్రబాబు అరెస్టుతో దాదాపు మూడు నెలలు పాటు రాజకీయ కార్యకలాపాలకు దూరమయ్యారు. ఇటీవలే ఆయనకు రెగ్యులర్ బెయిల్ లభించింది. కానీ ఈ నెల 28 వరకు కోర్టు షరతులు ఉన్నాయి. అటు తర్వాత ప్రజాక్షేత్రంలోకి అడుగు పెట్టాలని చంద్రబాబు చూస్తున్నారు. అయితే ఈ ఎంట్రీ గ్రాండ్ గా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సంచలన వేదిక కావాలని భావిస్తున్నట్లు సమాచారం.తెలుగుదేశం పార్టీతో జనసేన పొత్తు ప్రకటించిన సంగతి తెలిసిందే. చంద్రబాబు అరెస్టు తర్వాత నేరుగా జైలుకెళ్ళి పరామర్శించి వచ్చిన తర్వాత పవన్ పొత్తు ప్రకటన చేశారు. తక్షణం ఉమ్మడి కార్యాచరణ ప్రారంభమవుతుందని ప్రకటించారు. రెండు పార్టీల మధ్య సమన్వయం, ఉమ్మడి మేనిఫెస్టో తదితర నిర్ణయాలతో దూకుడుగా ముందుకు సాగుతున్నారు. ఇప్పుడు చంద్రబాబు బెయిల్ పై బయటకు వచ్చిన తర్వాత పవన్ నేరుగా కలిశారు. కీలక చర్చలు జరిపారు.పలు అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. ఇప్పుడు రెగ్యులర్ బెయిల్ లభించడంతో పవన్ కళ్యాణ్ తో కలిసి చంద్రబాబు రాజకీయ వ్యూహాలకు సిద్ధపడుతున్నారు. డిసెంబర్ మొదటి వారంలో భువనేశ్వరి సంఘీభావ యాత్రలు ప్రారంభం కానున్నాయి. అదే సమయంలో జనసేన ని పవన్ తో కలిసి భారీ బహిరంగ సభలకు చంద్రబాబు ప్లాన్ చేస్తున్నారు. దాదాపు ఓ మూడు సభలు నిర్వహించి.. ఉమ్మడి మేనిఫెస్టోను ప్రకటించనున్నారు. మేనిఫెస్టో పై విస్తృత ప్రచారానికి రెండు పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. సూపర్ టెన్ పథకాలతో ప్రజల ముందుకు వెళ్లాలని డిసైడ్ అయ్యాయి. దాదాపు పది లక్షల మందితో బహిరంగ సభ నిర్వహించి సత్తా చాటాలని భావిస్తున్నాయి. ఇందుకు సంబంధించి యాక్షన్ ప్లాన్ రూపొందించే పనిలో చంద్రబాబు ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు పవన్ సినిమాలో షూటింగులను పూర్తి చేసి పూర్తిస్థాయి రాజకీయాలపై దృష్టి పెట్టనున్నట్లు సమాచారం.ఇప్పటికే తన అరెస్టుతో ప్రజల్లో ఒక రకమైన సానుభూతి కనిపిస్తుందని చంద్రబాబు భావిస్తున్నారు. టిడిపి శ్రేణులు సైతం ఇదే భావనతో ఉన్నాయి. దానిని రాజకీయంగా మలుచుకోవాలంటే.. పవన్ కళ్యాణ్ తో పాటు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తే ఉభయ తారకంగా ఉంటుందని ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. రెండు పార్టీల పొత్తు ప్రకటన తర్వాత ఇరువురు అధినేతలు భేటీకే పరిమితమయ్యారు. స్కిల్ కేసులో జగన్ ప్రభుత్వం తెలుగుదేశం అధినేత చంద్రబాబును అక్రమ అరెస్టు కారణంగా ఆయన మూడు నెలల నుండి ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్నారు. అయితే ఆయనకు రెగ్యులర్ బెయిల్ మంజూరు కావడంతో ఈ నెలాఖరు నుండి మళ్ళీ ప్రజల మధ్యకు రానున్నారు. మరోవైపు చంద్రబాబు అరెస్టుతో తాత్కాలికంగా ఆగిన యువగళం పాదయాత్రను నారా లోకేష్ మొదలు పెట్టనున్నారు. చంద్రబాబు సతీమణి భువనేశ్వరి కూడా ఈసారి ఎన్నికల ప్రచారంలో కీలకంగా వ్యవహరించనున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా ఒకవైపు వారాహీ యాత్ర చేపడుతూనే మరోవైపు చంద్రబాబుతో కలిసి బహిరంగ సభలలో వేదిక పంచుకోనున్నారు.మూడు నెలల తర్వాత మళ్ళీ ప్రజాక్షేత్రంలోకి అడుగు పెట్టాలని భావిస్తున్న చంద్రబాబు.. ఈ ఎంట్రీ గ్రాండ్ గా ఉండేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుగుదేశం వర్గాలు చెబుతున్నాయి. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల ఉమ్మడి బహిరంగ సభతో చంద్రబాబు రీఎంట్రీ ఏపీలో రాజకీయ సంచలన వేదిక అవుతుందని చెబుతున్నాయి. టీడీపీ ఎమ్మెల్యే బాలకృష్ణ సహా తెలుగుదేశం ముఖ్యనేతలు, జనసేన ప్రముఖులు కూడా ఈ సభకు హాజరయ్యేలా.. ఈ సభతో రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన వర్గాలు వందకు వంద శాతం కలిసి కట్టుగా పనిచేస్తాయన్న, చేస్తున్నాయన్న సంకేతం ఇవ్వనున్నాయిని ఇరు పార్టీల శ్రేణులూ బలంగా చెబుతున్నాయి.

## శ్రీకాళహస్తిలో పౌర్ణమి సందర్భంగా చుక్కాని ఉత్సవం.

తిరుపతి జిల్లాలో దక్షిణ కాశీగా పేరుగాంచినశ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక పౌర్ణమి, చుక్కాని ఉత్సవాన్ని పురస్కరించుకుని ఆగమోక్తంగా సంకల్ప పూజలు నిర్వహించారు. కార్తీక మాసంలో పౌర్ణమి రోజున రాత్రి చుక్కాని ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగా ఆలయంలోని పెద్దనంది విగ్రహం వద్ద సంకల్ప పూజలు చేశారు. అనంతరం తాటిచెట్టును నిలబెట్టి పూజలు చేశారు. అమ్మవారి ఆలయం నుంచి బాల దీపాలను ఊరేగింపుగా తీసుకువచ్చి చుక్కాని వెలిగించారు. విశేష వేడు కను వీక్షించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివ చ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు.

## చెన్నైలో సమాజ్వాది పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ అఖిలేష్ యాదవ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పాశం వెంకటేశ్వర్లు కలిసి ,ఆంధ్రప్రదేశ్ రాజకీయాల గురించి మాట్లాడం జరిగింది.

ఒంగోలు, విభరె న్యూస్ నవంబర్ 27:అనంతరం రాష్ట్ర అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్ని స్థానాల్లో అభ్యర్థులను నియమించి , విజయం సాధించే దిశగా ముందుకెళ్తామని ,రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ సత్తా ఏమిటో చూపిస్తామని తెలియజేశారు. అదే విధంగా × ఎం బి బి ఎస్ సీట్లలో రిజర్వేషన్ అమలు చేయాలని, అరెస్టవటం జరిగింది. కులగణన చేపట్టాలని , అన్ని జిల్లాలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించటం జరిగిందని తెలియజేసినారు . ఈ సందర్భంగా సమాజ్ పార్టీ రాష్ట్ర ఎస్ సి నాయకులు వంగేపురపు కార్తిక్ రాజు అఖిలేష్ యాదవ్ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో థింకర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బోట్ట మధుయాదవ్ మరియు ములాయం సింగ్ బ్రిగేడ్ రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. వెంకటేశ్వర్లు కలిసి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల గురించి మాట్లాడం జరిగింది. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్ని స్థానాల్లో అభ్యర్థులను నియమించి , విజయం సాధించే దిశగా ముందుకెళ్తామని రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల సమస్యల గురించి నిరంతరం పోరాడుతామని వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ సత్తా ఏమిటో చూపిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా సమాధి పార్టీ రాష్ట్ర నాయకులు వంగవీటి కార్తిక రాజు అఖిలేష్ యాదవ్ ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో థింకర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బొట్ట మధుయాదవ్ ,నాయకులు ఎర్రగడ్డ నాగరాజు మరియు ములాయం సింగ్ బ్రిగేడ్ రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ , అన్ని జిల్లాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## భారత్ వికసిత సంకల్పయాత్ర సక్రమంగా అమలు చేయాలి



గూడూరు,విభరె న్యూస్, నవంబర్ 27: భారత్ వికసిత సంకల్ప యాత్రలో భాగంగా కేవలం కేంద్ర సంక్షేమ పథకాలను రాష్ట్ర వ్యాప్తంగా జరుగు బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షులు కునిగిరినీలకంఠ సూచనలతో కోడుమూరు అసెంబ్లీ కో కన్వీనర్ వేల్పులగోపాల్ గూడూరు రూరల్ మండలం పెంచికలపాడు గుడిపాడు గ్రామాలలో సెంట్రల్ ప్రోగ్రాం గురించి మాత్రమే వివరించాల్సిన ప్రభుత్వ అధికారులు కార్యక్రమ నోడల్ అధికారి వైసీపి నాయకులు అందరూ కలిసి కేంద్రప్రభుత్వ నిధులతో జరుగుతున్న కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటోలు వేసి పథకాలన్ని రాష్ట్ర ప్రభుత్వానివని ప్రజలను తప్పుదోవ పట్టించడాన్ని ప్రశ్నించగా గూడూరు మండల ఎంపీడీఓ జగన్మోహన్ రెడ్డి ఫోటో వేయ్యం అన్నారు ప్రొటోకాల్ ప్రకారం ఉజ్వల గ్యాస్ యోజనలో భాగంగా నరేంద్రమోడీ ముఖచిత్రం ఏర్పాటు చేయడమైనది కార్యక్రమంలో కేవలం నరేంద్రమోడీ ఫోటోలను మాత్రమే ఉంచి కేంద్రం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి చెప్పి కార్యక్రమాలను ముగించాలని కాదని వైసీపి ప్రభుత్వం ఉద్దేశపూర్వకమైన గొడవలు చేస్తే సహించేది లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఉండేది కేవలం మూడు నెలలు మాత్రమేనని ఇది దృష్టిలో పెట్టుకుని వైసీపి గ్రామసర్పంచ్ లు నాయకులు వ్యవహరించాలని ఈకార్యక్రమంలో గూడూరు రూరల్ మండల అధ్యక్షులు రాజశేఖర్ నిలప్ప రంగన్న దుర్గప్రసన్న గోరంట్ల రామ్ భూపాల్ వి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## బర్రెలక్క శిరీషకు మద్దతు తెలిపిన పీపీఎస్,ఆర్వీపీఎస్ నాయకులు.



విభారె న్యూస్ నవంబర్ 27 కర్నూలు.తెలంగాణ రాష్ట్రం కొల్లాపూర్ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న శిరీష అలియాస్ బర్రెలక్కను గెలిపించాలని కోరుతూ ప్రజా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బలరాం,రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ లు స్వతహాగా కరపత్రాలు ముద్రించి కొల్లాపూర్ నియోజక వర్గంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజక వర్గంలో ప్రజలు శిరీష బర్రెలక్కకు ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని వారు తెలిపారు శిరీష ఎమ్మెల్యే అభ్యర్థిగా కొల్లాపూర్ నియోజకవర్గంలో నామినేషన్ వేసినప్పటినుండి వివిధ పార్టీల వారు అనేక ప్రలోభాలకు గురిచేస్తున్న ఏమాత్రం లోనవక ప్రజల కోసం పనిచేస్తానంటూ ముందుకు కదిలిన ధైర్యవంతురాలు శిరీషకు అండగా నిలవడం ప్రజాసంఘాల బాధ్యతగా తాము భావిస్తున్నామని డబ్బు మద్యానికి చోటు లేకుండా నిజాయితీగా పనిచేస్తున్న శిరీషకు ప్రజలు కూడా మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు శిరీష గెలవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కి పట్టం కట్టినట్టు అవుతుందని దేశ పౌరులు ఎవరైనా రాజకీయాలలో పోటీ చేయవచ్చునని సంకేతాన్ని మరొకసారి ఇచ్చినట్లు అవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి పోరాట సమితి కర్నూలు జిల్లా అధ్యక్షులు అశోక్ ప్రజా పరిరక్షణ సమితి నాయకులు ఎస్ఎం భాష పాల్గొన్నారు.

## తుంగభద్ర నది తీరం లో వైభవం గా కార్తీక దీపోత్సవం,జ్వాలా తోరణం..



విభారె న్యూస్ నవంబర్ 27 కర్నూలు.స్థానిక సంకల్ బాగ్ హరిహార క్షేత్రం లో భక్తుల అత్యంత భక్తి శ్రద్దల మధ్య కార్తీక పౌర్ణమి ని పురస్కరించుకొని కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జ్వాలా తోరణం, కార్తీక దీపోత్సవం జరిగినవి. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి. వెంకటేష్ పాల్గొని కార్యక్రమం ప్రారంభం చేసినారు.ఆయన మాట్లాడుతు తుంగభద్ర నది తీరం లో బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో చక్కగా వేద మంత్రాలతో నిరంతరము పూజలు నిర్వహిస్తూ కర్నూలు నగరం లో ఆధ్యాత్మిక వాతావరణం కల్పిస్తున్నారని,లక్ష్మి వెంకటేశ్వర స్వామి కీ ఘనంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించడం అభినందనీయం అని తెలిపారు ఈ కార్యక్రమం లో కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కల్లె చంద్రశేఖర్ శర్మ, కార్యదర్శి హెచ్ కె రాజశేఖర రావు, బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కోశాధికారి హెచ్ కె మనోహర రావు, ఆధ్యాత్మిక ప్రవచన కర్త కల్లె వేణుగోపాల్ శర్మ తదితరులు, కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు..

## శ్రీశైల దేవస్థానం అన్నప్రసాద వితరణకు భక్తుల విరాళం...

విభారె న్యూస్ నవంబర్ 27 శ్రీశైలం.సోమవారం రోజు అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ2,00,000/-లను టి. శ్రీకాంత్, ఫ్యామిలి, హైద్రాబాద్ వారు విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని అన్నప్రసాద వితరణ పర్యవేక్షకులు సి. మధుసూదన్‌రెడ్డికి అందజేయడం జరిగింది.



# స్పందనలో వచ్చిన 93 ఫిర్యాదులకు విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం...

**- జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్.**



విభారె న్యూస్ నవంబర్ 27 కర్నూలు జిల్లా ప్రతినిధి..స్పందన కార్యక్రమానికి 93 ఫిర్యాదులు.స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ.కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఐపియస్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.స్పందన కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 93 ఫిర్యాదులు వచ్చాయి.వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ... 1)కర్నూలు అమ్మ హాస్పిటల్ లో ఫార్మాసిస్ట్ గా పని చేస్తున్నాను. అమ్మ హాస్పిటల్ కు వస్తూ పరిచయం చేసుకుని నాకు కర్నూలు గవర్నమెంట్ హాస్పిటల్ లో కంట్రాక్టు బేసిస్ నందు ఫార్మాసిస్ట్ గా ఉద్యోగం ఇప్పిస్తామని కర్నూలు, బి.తాండ్రపాడు గ్రామానికి చెందిన వ్యక్తి రూ. 4 లక్షల 80 వేలు తీసుకోని నన్ను మోసగించారని కల్లూరు మండలం, షారుఖ్ నగర్ కు చెందిన కార్తీక్ ఫిర్యాదు చేశారు. 2) ఐసిఐసి బ్యాంకు నుండి కస్టమర్ కేర్ నుండి కాల్ చేస్తున్నాని సంభాషణ చేస్తూ నా యొక్క క్రెడిట్ కార్డు నుండి రూ. 1 లక్ష 38 వేలు డ్రా చేసుకున్నట్టు మెసేజ్ వచ్చింది.ఫ్రాడ్ కాల్ చేసి మోసం చేసిన సైబర్ నేరగాళ్ళ పై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని కర్నూలు, బి.క్యాంపు కు చెందిన మహమ్మద్ అలీ ఫిర్యాదు చేశారు. 3) రూ.3 లక్షల పెట్టుబడి పెట్టి నా 5 ఏకరాల భూమిలో వేసిన ప్రత్తి పంటను ట్రాక్టర్ తో దున్ని నాశనం చేసిన కార్తీక్ , అశోక్, ఇతరుల పై చర్యలు తీసుకోవాలని కోడుమూరు మండలం, ప్యాలకుర్తి గ్రామానికి చెందిన నరేష్ ఫిర్యాదు చేశారు.4) హాలహార్వి మండలంలో విఆర్ ఏ గా పని చేస్తున్న దస్తగిరి తాను లాయర్ గా పని చేస్తున్నానని కోర్టు ఫీజు క్రింద రూ. 1 లక్ష 20 వేలు తీసుకోని మోసం చేశాడని కర్నూలు , సీతరాం నగర్ కు చెందిన జె.ఆశా ఫిర్యాదు చేశారు. 5) గూడురు మండలం, మా స్వగ్రామమైన చనుగొండ్ల గ్రామంలో గొర్రెల సహాయంతో పైరను మేపి ఆముదాల పంటను నాశనం చేసిన వ్యక్తుల పై చర్యలు తీసుకోని నష్ట పరిహారం ఇప్పించాలని కర్నూలు,స్టాంటన్ పురం గ్రామంకు చెందిన ఆనంద్ కుమార్ ఫిర్యాదు చేశారు. 6)నా పెద్ద కుమారుడు శేఖర్ బాబు నాకు తెలియకుండా నా పేరిట ఉన్న పొలాన్ని తన కుమార్తె పై అక్రమంగా ఆన్ లైన్ చేసుకొని మోసం చేస్తున్నాడని క్రిష్ణగిరి మండలం, ఎర్రగుడి గ్రామానికి చెందిన కేశమ్మ ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ స్పందన కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాసులు,లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు,సిఐ లు పాల్గొన్నారు.

# విద్యార్థి మేలుకో భవిష్యత్తు కాపాడుకో:-టిఎన్ఎస్ఎఫ్



గోనెగండ్ల నవంబర్ 27 విభారె న్యూస్ ప్రతినిధి :-×ఈ వైసిపి ప్రభుత్వంలో జగన్ రెడ్డి విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించారని,విద్యార్థులకు జరిగిన అన్యాయంపై వారిలో చైతన్యం కల్పించెందుకు తెలుగు నాడు విద్యార్థి సమైక్య(టిఎన్ఎస్ఎఫ్)ముందుటుందని గోనెగండ్ల టీడీపి మండల కమిటీ అన్నారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్మిగనూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు గౌ శ్రీ డా.బివి జయనాగేశ్వర రెడ్డి గారి ఆదేశాల మేరకు టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కార్యదర్శులతో సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్యచరణపై చర్చించారు.టీడీపి కార్యాలయంలో విద్యార్థీ మేలుకో-భవిష్యత్తును కాపాడుకో అనే వాల్ పోస్టర్ ను విడుదల చేశారు.ఈ కార్యక్రమం నెల రోజులపాటు విద్యార్థులకు జగన్ రెడ్డి చేసిన మోసలపై వివిధ రూపాల్లో అవగాహన కల్పిచాలని,విద్యార్థులకు జగన్ రెడ్డి ఇచ్చిన హామీల అమలులో జరిగిన అన్యాయంపై చైతన్యం తీసుకురావాలని టిఎన్ఎస్ఎఫ్ నాయకులకు టీడీపి మండల కమిటీ పిలుపునిచ్చారు. పాఠశాలలను ప్రయోగశాలలుగా మార్చి విద్యార్థుల జీవితాలతో చెలగాటలాడుతున్నారదని ఆవేదన వ్యక్తం చెశారు.విశ్వ విద్యాలయాలను వైసీపీ కార్యాలయాలుగా మార్చేశారని మనబడి,నాడు నేడు,విద్యా కానుక, బై జ్యూస్ వంటి పథకాలను అడ్డంపెట్టుకుని దోచుకుంటున్నారని, పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్స్ రద్దు చేశారని మండిపడ్డారు.అలాగే విదేశీ విద్య,బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ను నిర్వర్యం చేసి ఇటువంటి పథకాలను పట్టించుకోకపోవడంతో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు విద్యను దూరం చేశారని వారు అన్నారు.విద్యార్థి లోకానికి జగన్ రెడ్డి చేసిన మోసాలపై డిసెంబర్ 7న రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేయాలని టిఎన్ఎస్ఎఫ్ నాయకులకు తెలియజేశారు. అంతేకాకుండా అనేక అవగాహన,ర్యాలీలు,సదస్సులు,సమావేశాలు నిర్వహించి విద్యార్థుల ందరినీ ఏకతాటిపై తీసుకురావాలన్నారు.ప్రత్యేక హోదా అంటూ విద్యార్థులను రెచ్చగొట్టి తీరా అధికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పారని,రాబోయే రోజుల్లో విద్యార్థులు,నిరుద్యోగులు జగన్ రెడ్డిని ఇంటికి పంపించడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులునజీర్, ఎన్వి రామాంజనేయులు, తిరుపతయ్య నాయుడు, శ్రీధర్ నాయుడు,రమేష్ నాయుడు,క్రిష్ణమ నాయుడు, నూర,రంగస్వామి నాయుడు,ఫకృద్దీన్, మల్దకల్,మాదీన ,నాగేశ్వరావు,చంద్ర,అచ్చుగట్ల నజీర్ మరియు టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మాదిగ నాగరాజు,బొగ్గు రమేష్ నాయుడు,రాజశేఖర్, బాలకృష్ణ, రహమతుల్లా,ఐటీడీపి సోషల్ మీడియా రాంపురం రఫిక్,ముని ప్రభ తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసమే అర్బన్ హెల్త్ సెంటర్లు

**----- ఎమ్మెల్యే -- ఎమ్మెల్సీ-**

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 27 - ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధానంగా పేద ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు చేస్తున్న కృషిలో భాగంగా నంద్యాల పట్టణం 35వ వార్డు సలీం నగర్ నందు



నూతనంగా కోటి 14 లక్షల వ్యయంతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ను సోమవారం నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, రాష్ట్ర వైఎస్ఆర్సిపి ముస్లిం మైనారిటీ సలహాదారుడు అభిబుల్లా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, శిల్ప మహిళా సాగర్ చైర్ పర్సన్ నాగిని రవి సింగారెడ్డి ప్రారంభించారు. అలాగే 38 లక్షలతో నూతన సీసీ రోడ్డు, డ్రైన్లు, కల్వర్ట్ లను ప్రారంభించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషా వలి, మున్సిపల్ కమిషనర్ రవి చంద్ర రెడ్డి. అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ , కౌన్సిలర్ భాషిద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి . పాల్గొన్నారు. నూతన అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో 35 వేల నుండి 45 వేల మంది ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించేందుకు గాను పట్టణాలలో అర్బన్ హెల్త్ సెంటర్లను గ్రామాలలో వివిధ రకాల వైద్య సేవలను, వైద్యశాలలను నిర్మించడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, , రాష్ట్ర దృశ్యకళలా డైరెక్టర్ సునీత అమృతరాజ్ ,ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, నంద్యాల పట్టణ అధ్యక్షులు పడకండ్ల సుబ్రహ్మణ్యం. వై ఎస్ ఆర్ నగర్ రమణ ,పున్న శేషయ్య ,జాకీర్ హుస్సేన్, మున్సిపల్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్చార్జులు, వార్డు వైసిపి నాయకులు పైలట్ ,కార్పెంటర్ మౌలాలి,స్థానిక సచివాలయ ఉద్యోగులు ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం ను సందర్శించిన రాష్ట్ర టూరిజం శాఖ మాత్యులు ఆర్.కే. రోజా, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణ లు...



విభారె న్యూస్ నవంబర్ 27 శ్రీశైలం.కార్తీక పౌర్ణమి, సోమవారం లను పురస్కరించుకొని శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకొనుటకు రాష్ట్ర టూరిజం శాఖ మాత్యులు ఆర్ కె రోజా, రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్ సత్యనారాయణ లు సందర్శించారు.. వారివురికి దేవాలయ కార్య నిర్వహణ అధికారి పెద్దిరాజు, ట్రస్టు సభ్యులు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆలయ పౌరోహితులచే సంప్రోక్షణ తో స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్ల దర్శనం తో పాటు స్వామి అమ్మవార్ల మొమెంటో, చిత్రపటం తో పాటు స్వామి వార్ల ప్రసాదమును వారికి అందజేశారు.

## సోమవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని కార్తీకదీపోత్సవం...



విభారె న్యూస్ నవంబర్ 27 శ్రీశైలం.సోమవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని మల్లన్న భక్తులు ప్రాతః కాలంలోనే పాతాళ గంగ నదిలో పావన స్నానం ను ఆచరించి భక్తులు కార్తీకదీపంను వెలిగించి పాతాళ గంగలో వదిలారు. అనంతరము ఓం నమఃశ్శివాయ శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణం అంతయు మారు మ్రోగినది. భక్తులు ఆలయ ప్రాంగణమునందు కార్తీక దీపోత్సవమును వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులు శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకుని వారి కృపకు పాత్రులైనారు. వచ్చిన వేలకొలది భక్తులకు దేవస్థానం వారు ఎలాంటి ఆటంకము కలగకుండా భక్తులకు అన్ని విధాల సౌకర్యాలను అమర్చి స్వామి అమ్మవార్ల దర్శనం చేయించారు.

## కోదండ రామాలయం లో - ఉచిత సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతము-

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 27-నంద్యాల, సంజీవనగర్ . శ్రీకోదండ రామాలయం నందు సోమవారము 40 మంది దంపతులక్షేత ఉచిత సామూయక సత్యనారాయణ స్వామి వ్రతములను శ్రీ యాదవల్లి కార్తికేయ స్వామి వారి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో వ్రతమను తిలికించి శ్రీ భగవత్ సేవా సమాజ్ . వారు ఏర్పాటు పోసిన తీర్థ ప్రసాదములను స్వీకరించారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**